లెటర్ సిరీస్-2

లెటర్ సిరీస్‌లో కొన్ని కీలక అంశాల గురించి తెలుసుకుందాం.

లెటర్ సిరీస్‌లో మరో విభాగం చిన్న అక్షరాలు (a,b,c,....z). ఒక క్రమమైన పద్ధతిలో వస్తూ మధ్యలో కొన్ని ఖాళీలు ఇస్తారు. ఆ అక్షరాలు మధ్య సంబంధాన్ని కనుక్కొని దాని ఆధారంగా ఖాళీలో రావాల్సిన అక్షరాలను గుర్తించాలి.

ఇందులో ముఖ్యంగా అక్షరాలు పునరావృత పద్ధతిలో వచ్చే అవకాశం ఉంది. అంటే కనీసం 2 అక్షరాల నుంచి గరిష్ఠంగా ఆరు అక్షరాల సమూహం వరకు అదే వరుస క్రమంలో పునరావృతం అవుతూ ఉంటాయి. ఈ సిరీస్ మధ్యలో కొన్ని అక్షరాలను మినహాయిస్తూ వాటిని కనుక్కోమంటారు.

ఇలాంటి ప్రశ్నలకు ముందుగా ఆ సిరీస్ రెండు అక్షరాల పునరావృత పద్ధతి అనుకుంటే, దానిని ప్రతి రెండు అక్షరాలను ఒక భాగంగా ఊహించుకోవాలి. ఆ విధంగా చేసిన తర్వాత ప్రతి గ్రూప్‌లో మొదటి అక్షరం ఒకటే ఉండాలి. లేదా ఖాళీగా ఉండాలి. అలాగే రెండో అక్షరాన్ని పరిశీలించాలి. ఇక్కడ ఖాళీగా ఉన్న స్థానాలను ఆయా అక్షరాలతో పూరించాలి. ఒకవేళ ఆ విధంగా లేకుంటే మూడక్షరాల సమూహం, నాలుగు, ఐదు, ఆరు, అక్షరాలు ఊహించుకొని మొదటి అక్షరం మొదలుకొని చివరి అక్షరం వరకు పరిశీలించాలి. ఆయా స్థానాలలో అవే అక్షరాలు ఉండాలి. లేదా ఖాళీ ఉండాలి. దీని ఆధారంగా ఖాళీలున్నచోట ఏ అక్షరాలు వస్తాయో సులభంగా కనుక్కోవచ్చు.

కొన్ని ఉదాహరణలు

1. _bc_bca_ _a_cab_ab_

a) aabbcc b) aabcbcc
c) aabcbc d) aacbbcc

పై ప్రశ్న గమనిస్తే abc అనే మూడక్షరాలు పలుమార్లు పునరావృతం అయినట్లు తెలుస్తుంది.

abc / abc / abc / abc / abc / abc

సమాధానం: (b) aabcbcc

2. _ _aba_ _ba_ab

a) abbba b) abbab
c) baabb d) bbaba

పై ప్రశ్నను గమనిస్తే ab అక్షరాలు అనేకసార్లు పునరావృతం అయినట్లు తెలు స్తుంది.

ab / ab / ab / ab / ab / ab

సమాధానం: (b) abbab

3. a_bbc_aab_cca_bbcc

a) acba b) bacb
c) abba d) caba

పై ప్రశ్నను గమనిస్తే aabbcc అనే అక్షరాలు పలుమార్లు పునరావృతం అయినట్లు తెలు స్తుంది.

aabbcc / aabbcc / aabbcc

సమాధానం: (a) acba

4. b_ _d bac_ _acd _ac_ ba_ _

a) acdbdcd b) acdbbacd
c) acdbbdcd d) adcbbdcd

పై ప్రశ్నను గమనిస్తే bacd అనే నాలుగక్షరాలు పలుమార్లు పునరావృతం అయినట్లు తెలుస్తుంది.

bacd / bacd / bacd / bacd / bacd

సమాధానం: (c) acdbbdcd

5. Pa_cQab_Rab_S_ _C

a) bcab b) bccba
c) bcacb d) bccab

పై ప్రశ్నను గమనిస్తే abc మూడక్షరాలు పలుమార్లు పునరావృతం కావటంతో పాటు ప్రతిసారి abc ముందు వరుసగా Capital letters P Q R Sలు వచ్చాయని తెలుస్తుంది.

Pabc / Qabc / Rabc / Sabc

సమాధానం: (d) bccab

6. a_cdaab_cc_daa_bbb_ccddd

a) bdbda b) bddca
c) dbbca d) bbdac

పై సిరీస్ abcd అక్షరాలు మొదటిసారి ఒక్కోసారి, రెండోసారి ప్రతి అక్షరం రెండుసార్లు, మూడోసారి ప్రతి అక్షరం మూడుసార్లు పునరావృతమైనాయి.

abcd / aabbccdd / aaabbbcccddd

సమాధానం: (d) bbdac

7. _abb_ _bb_a_bbab_ba
a) bababa b) bbabbb
c) ababaa d) aaaabb

పై సిరీస్‌లో babb అక్షరాలు పలుమార్లు పునరావృతమైనాయి.

babb / babb / babb / babb / ba

సమాధానం: (b) bbabbb

8. ab_ _cac_b
a) abc b) bca
c) cab d) cba

పై సిరీస్‌లో abc అక్షరాలు చక్రీయ పద్ధతిలో అనగా abc, bca, cabలుగా వచ్చాయి.

abc / bca / cab

సమాధానం: (d) cba.

గతంలో వచ్చిన ప్రశ్నలు

1. abc_d_bc_d_b_cda
a) bacde b) cdabe
c) dacab d) decdb

abcdd / abccd / abbcd / a

సమాధానం: (c) dacab.

2. ba_b_aab_a_b
a) abaa b) abba
c) baab d) babb

baab / baab / baab

సమాధానం: (b) abba.

3. gfe_ig _eii_fei_gf_ii

a) eifgi b) figie
c) ifgie d) ifige

gfeii / gfeii / gfeii / gfeii

సమాధానం: (c) ifgie

4. mnonopq opqrs _ _ _ _ _

a) mnopq b) oqrst
c) pqrst d) qrstu

mno / nopq / opqrs / pqrst

సమాధానం: (c) pqrst